MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 4-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## జైశ్రీరాం పాత రకం క్వింటాకు రూ.4,013

## మార్కెట్ చరిత్రలో ప్రథమం



కేసముద్రం(మహబూబాబాద్): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చరిత్రలో ధాన్యానికి క్వింటాకు ఆల్‌టైం రికార్డు ధర నమోదైంది. అతిసన్న రకమైన జైశ్రీరాం పాత ధాన్యం రూ. 4,013ధర నమోదు కావడం విశేషం. ఈ మార్కెట్‌కు మంగళవారం కోమటిపల్లికి చెందిన రైతు నూనావత్ బాలాజీ గత ఏడాది సాగుచేసిన జైశ్రీరాం రకం ధాన్యాన్ని తొమ్మిది బస్తాలను విక్రయించేందుకు తీసుకువచ్చాడు. ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలోని 'ఈ-వేలం'లో ఈ ధాన్యానికి ఓ వ్యాపారి క్వింటాకు గరిష్ఠంగా రూ. 4,013ధర నమోదు చేసి దక్కించుకున్నాడు. మార్కెట్ ఏర్పడిన నాటి నుంచి ధాన్యానికి క్వింటాకు రూ. 4వేల మార్కు దాటడం తొలిసారి అని పలువురు వ్యాపారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇదేరకం ధాన్యం గత ఏడాది ఇదే సమయానికి రూ. 3,600 నుంచి రూ. 3,700 వరకు గరిష్ఠంగా ధరలతో కొనుగోలు చేశారు. ఈసారి ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులతో అన్ని రకాల ధాన్యం సాధారణ ధరల కంటే క్వింటాకు రూ. 500 నుంచి రూ. 600లు అధికంగా ధర లు ఉన్నాయి. ఏదేమైనా సాధారణ బియ్యం ధరతో దాదాపు సమానంగా అతిసన్నరకాలైన జైశ్రీరాం ధాన్యం ధర ఉండడం గమనార్హం.

మిగతా 2లో

## ఆర్‌టీఐ అడిగితే బెదిరింపులా..?



3లో

## సాయిబాబా నగర్‌పైకి బుల్డోజర్లు

భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు

తెల్లవారుజామున జేసీబీలతో రెవెన్యూ అధికారుల వ్యూహాత్మక ఆపరేషన్

అధికారులతో బాధితుల వాగ్వాదం

2లో



# నిద్రావస్థలోనిఘా

రాజధానిలో అంతర్రాష్ట్ర ముఠాలు హల్‌చల్ చేస్తూ గ్రేటర్ పోలీసులకు సవాల్ విసురుతున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్ పోలీస్ పేరు వింటే నే ఇతర రాష్ట్రా నేరగాళ్లు భయంతో వణికిపోయే వారు. నేడు ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వరుసగా నేర ఘటనలు జరుగుతున్నాయి. చోరీలు, దోపిడీలు, నకిలీ పోలీసుల అవతారాలతో ప్రజలను మోసం చేయడం, ఏటీఎం సెంటర్ల వద్ద దృష్టి మళ్లించి ఖాతాలు ఖాళీ చేసే ముఠాలు చెలరేగిపోతున్నాయి. పాత నేరస్తులు, అంతర్రాష్ట్ర ముఠాల కన్ను ఇప్పుడు తిరిగి హైదరాబాద్‌పై పడటం తో ఆయా నేర ముఠాలు విరుచుకుపడుతున్నాయని సాధారణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిఘా వ్యవస్థపై పోలీసులకు పట్టు సడలడంతో పాటు ఇతర రాష్ట్రాల ముఠాల ఆటకట్టించడంలో పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. తరచూ జరుగుతున్న ఘటనలలో అంతర్రాష్ట్ర ముఠాలే కీలకంగా వ్యవహరిస్తుండడం, స్థానికంగా ఉండే పాత నేరస్తులు సైతం తమ నేర ప్రవృత్తిని మానుకోకుండా నేరాలకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

**రెక్కీ నిర్వహిస్తూ..**

అంతర్రాష్ట్ర నేర ముఠాలు గతానికి భిన్నంగా నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో బయటపడుతున్నది. నగరంలోకి ప్రవేశించడం, ఆపై పక్కాగా రెక్కీ నిర్వహించిన తరువాతే నేరాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయి. తాజాగా అమీన్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేసిన అంతర్రాష్ట్ర ముఠాలు ఏటీఎం కేంద్రాలకు వచ్చే వృద్ధులను టార్గెట్ చేసుకొని మోసాలకు పాల్పడినట్లు విచారణలో బయటపడింది. హర్యానా, రాజస్థాన్, మహా రాష్ట్రాలకు చెందిన ముఠాలు నేరాల కోసం నగరానికి వస్తున్నాయి. హైదరాబాద్‌కు చేరుకున్న తరువాత లాడ్జీలు, తెలిసిన వారి వద్ద బస చేస్తూ అనుకున్న లక్ష్యంలో దొంగతనం, దోపిడీలు చేసి తిరిగి వారి సొంత ప్రాంతానికో, మరో కొత్త ప్రాం తానికో ఈ ముఠాలు వెళ్లిపోయి అక్కడ కూడా నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడుతున్నది. గత ఏడాది ఆగస్టులో చందానగర్‌లో జ్యువెల్లరీ దుకాణంలో దోపిడీ చేసిన ముఠా, తిరిగి ఏడాది తరువాత అదే ప్రాంతానికి వచ్చి జ్యువెల్లరీ దుకాణాన్ని టార్గెట్‌గా చేసింది. ఒక నేరం జరిగిన తరువాత విరామం ఇవ్వడంతో పోలీసుల నిఘా తగ్గుతుందనే భావనతో ఈ ముఠాలు కొంత గ్యాప్‌తో వచ్చి నగరంపై విరుచుకుపడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**భయాందోళనలో ప్రజలు**

పోలీసుల నిఘా పటిష్టంగా ఉంటే దొంగల్లో భయం ఉంటుంది. హైదరాబాద్‌కు వెళ్తే పోలీసులకు పట్టుబడుతామనే భయం నేరస్తుల్లో ఉంటుంది. గతంలో ఇలాంటి పరిస్థితులలోనే నేరగాళ్లు హైదరాబాద్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడేవారు. నేడు పాత నేరస్తులు, అంతర్రాష్ట్ర నేర ముఠాలపై పోలీసుల నిఘా తగ్గడంతో పోలీసుల పట్టు కూడా తగ్గిందనే విమర్శలు వస్తున్నాయి. వరుసగా జరుగుతున్న నేరాలతో ప్రజల్లో భయందోళనలు వ్యక్తమవుతున్నాయి. నిఘా వ్యవస్థ, పటిష్టమైన పెట్రోలింగ్ వ్యవస్థ పట్టు తప్పడంతో అంతర్రాష్ట్ర ముఠాలకు సమయం కలిసొచ్చినట్లు మారిందని సామాన్య ప్రజలు పేర్కొంటున్నారు. ట్రై కమిషనరేట్ల పరిధిలో వరుసగా జరుగుతున్న నేరాల్లో ఎక్కువగా అంతర్రాష్ట్ర ముఠాల పాత్రనే ఉండడంతో దీనిపై ఉన్నతస్థాయిలో సమీక్షలు నిర్వహించాల్సిన అవసరముంటుంది. తరచూ నేరాలకు పాల్పడేవారికి న్యాయస్థానం ద్వారా శిక్షలు వేయించడానికి పోలీసులు అవసరమైన సాక్ష్యాలను కోర్టు ముందు పెట్టి, వారికి శిక్షలు పడే విధంగా చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతర్రాష్ట్ర ముఠాలను కట్టడి చేయడంతో ఇతర రాష్ట్ర పోలీసులు, రాష్ట్ర పోలీసులు సమన్వయంతో టెక్నాలజీని వాడుతూ పనిచేయాల్సిన అవసరముందని నిపుణులు సూచిస్తున్నారు.

# సాయిబాబా నగర్‌పైకి బుల్డోజర్లు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సాయిబాబానగర్ పరిధిలో అత్యంత విలువైన దిల్ (డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్, ల్యాండ్ హోల్డింగ్ లిమిటెడ్) సంస్థకు చెందిన భూముల్లో వెలిసిన నిర్మాణాలపై కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. సర్వే నంబర్ 49/6, 49/9 పరిధిలో ఉన్న దాదాపు రూ.800 కోట్లకు పైగా విలువ చేసే సుమారు 16.20 ఎకరాల విస్తీర్ణంలోని సుమారు ఐదెకరాల పైచిలుకు భూముల్లో వెలిసిన నిర్మాణాలతో పాటు చిన్నచిన్న రేకుల షెడ్లు (సుమారు 40) పైగా నేలమట్టం చేశారు. కోట్లాది రూపాయాల విలువైన ప్రభుత్వ సంస్థకు చెందిన భూమి దుర్విని యోగం అవుతుందని అందిన సమగ్ర సమాచారంతో కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ యంత్రాంగం రంగంలోకి దిగింది. సోమవారం ఉదయం ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా భారీ పోలీస్ బందోబస్తు నడుమ జేసీబీలతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. కోర్టు ఆదేశాలు, భూ రికార్డులను ఆధారంగా చేసుకొని సగానికి పైగా నిర్మాణాలను కూల్చివేశారు.

**అధికారులతో బాధితుల వాగ్వాదం..**

అధికారులు కూల్చివేతలు ప్రారంభించగానే ఆక్రమ ణదారులు, స్థానికులు ఒక్కసారిగా అక్కడికి చేరుకొని అధికారులతో తీవ్ర వాగ్వావాదానికి దిగారు. పనులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో సూరారం సాయిబాబానగర్ పరిసరాల్లో కాసేపు తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే స్థానిక సూరారం పోలీస్‌స్టేషన్ సీఐ బాలరాజు, ఎస్ఐ, సిబ్బంది ఆందోళనకారులను అడ్డు కున్నారు. ఈ క్రమంలో లాఠీలకు పని చెప్పడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. నిరుపేదలు నివాసముంటున్న ఇళ్లకు ఎలాంటి హాని తలపె ట్టలేదని, కేవలం వాణిజ్య అవసరాల కోసం, అక్రమ సంపాదన కోసం నిర్మించిన పారిశ్రామిక షెడ్లు, సూరారం ప్రధాన రహదారికి ఇరువైపులా వెలిసిన అక్రమ వాణిజ్య షాపులను, చిన్నచిన్న తాత్కలిక రూ ములను నేలమట్టం చేశామని అధికారులు తెలిపారు. సర్వేనంబర్ 49/6, నుంచి 49/9 పరిధిలోని ఉన్న 16.20 ఎకరాల స్థలాన్ని ఐటీ, పారిశ్రామిక అభివృద్ధి కోసం 2007లో అప్పటి ప్రభుత్వం ఎకరం రూ.6 కోట్ల చొప్పున దిల్ సంస్థకు కేటాయించింది. అయితే కాలక్రమేణా అక్కడ ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో భూమి ఖాళీగా మిగిలిపోయింది. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు ఆక్రమణదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ స్థలాన్ని 60 చదరపు గజాల చొప్పున ప్లాట్లుగా విభజించి అక్రమంగా విక్రయించుకున్నారు. కాగా మరికొంతమంది అదే స్థలాలను యథేచ్ఛగా ఆక్రమించి పారిశ్రామిక షెడ్లు, గౌడౌన్లు, కమర్షియల్ షాపులు నిర్మించి అద్దెలకు తిప్పుకోవడం ప్రారంభించారు. కాగా తదుపరి కూల్చివేతలు చేపడతామని చెప్పడంతో.. కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.



## గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు

బూర్గంపహాడ్, ఆగస్టు 03 : గంజాయి అక్రమ రవాణా కేసులో దోషులుగా తేలిని ఇద్దరికి ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.25 వేల చొప్పున జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి సరిత సోమవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాలిలా ఉన్నాయి. 2020 మార్చి 22న బూర్గంపహాడ్ అప్పటి ఎస్ఐ బాలకృష్ణ తన సిబ్బందితో కలిసి భారత్ బంద్ సందర్భంగా సారపాక బస్టాండ్ సెంటర్ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హోండా స్కూటీపై అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులను నిలిపి తనిఖీ చేయగా వారి వద్ద 20 కిలోల గంజాయి లభ్యమైంది. నిందితులను మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన బీమనపల్లి శ్రీనివాసులు, రావిరాల లక్ష్మీనారాయణగా గుర్తించి అప్పటి ఏఎస్ఐ సోమేశ్వరరావు కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి సీఐలు నవీన్, సత్యనారాయణ దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో కోర్టు ఏడుగురు సాక్షులను విచారించి ఇద్దరు నిందితులపై అభియోగాలు రుజువు కావడంతో ఐదేళ్ల కఠిన కారాగారశిక్షతో పాటు రూ.25 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫణికుమార్ వాదనలు వినిపించగా కోర్టు నోడల్ అధికారి రాఘవయ్య, కోర్టు లైజన్ అధికారి ఎస్.వీరభద్రం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సీపీ అక్రమ్ కేసు విచారణలో సమన్వయం చేసి సహకరించారు.

## సర్ డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి**

ఎదులాపురం/నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 3 : సర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన, పూర్తి పారదర్శకతతో చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్(వీసీ) ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ(రేషనలైజేషన్) ప్రక్రియల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటలైజేషన్ ప్రక్రియలో పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తతో పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే, వారందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా హేతుబద్ధీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి చెందిన ఓటర్లను సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేరొన్నారు. ఆదిలాబాద్ వీసీలో కలెక్టర్ రాజర్షి షా, రెవెన్యూ అదనపు కలెక్టర్ చిత్రు, డీఆర్వో స్రవంతి, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా పాల్గొన్నారు.



## శాస్త్ర విజ్ఞానానికి స్ఫూర్తి ప్రదాత ప్రఫుల్ల చంద్ర రే

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** భారత రసాయన శాస్త్ర పితామహుడు ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీపాద శార్వాణి అధ్యక్షతన, రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బారోతు రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీపాద శార్వాణి మాట్లాడుతూ.. భారత రసాయన శాస్త్ర పితామహుడిగా గుర్తింపు పొందిన ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. దేశంలో శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి ఆయన చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. వైద్య, వ్యవసాయ, పర్యావరణ, పారిశ్రామిక, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో రసాయన శాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. అలాగే "మానవ జీవితం -- రసాయన శాస్త్రం" అనే అంశంపై విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ, నిత్యజీవితంలో రసాయన శాస్త్రం ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గౌడ్, అధ్యాపకులు చంద్రప్రకాష్ రావు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉప్పునూతల పురుషోత్తం రెడ్డికి నివాళులు

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 03/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజకీయ దురంధరుడు, మాజీ మంత్రి కీ.శే. ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,"ప్రజాసేవే పరమావధిగా భావించి, రాజకీయ రంగంలో చెరగని ముద్ర వేసిన మహానేత పురుషోత్తం రెడ్డి. వారి సేవలు, ఆశయాలు చిరస్మరణీయం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందటీ అనంత రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్,జిల్లా ఓబీసీ సెల్ బత్తిని ఉప్పలయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం,వివిధ గ్రామాల సర్పంచ్లు ,గ్రామ శాఖ అద్యక్షులు,పిఎసిఎస్ డైరెక్టర్లు, సీనియర్ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ,ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఆర్‌టీఐ అడిగితే బెదిరింపులా..?

- ఎమ్మార్వో కార్యాలయంపై సంచలన ఆరోపణలు!
- ప్రాణహాని ఉందంటూ ఆర్డీఓకు ఫిర్యాదు!
- జనవరి 20న ఆర్డీఓకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు శూన్యం
- మరీ ఇప్పుడైనా చర్యలు తీసుకుంటారా? వేచించుడాల్సిందే..



**క్రైమ్ మిర్రర్, నిడమానూరు:** సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద దరఖాస్తులు చేసినందుకు నిడమనూరు ఎమ్మార్వో కార్యాలయంలోని ఎంఆర్ఓ జంగాల కృష్ణయ్యతో పాటు మరికొందరు తమను బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ నిడమానూరు మండలం వేణిగండ్ల గ్రామానికి చెందిన పలువురు బాధితులు సోమవారం మిర్యాలగూడ ఆర్డిఓ రమణారెడ్డి కి లిఖితపూర్వకంగా ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు.బాధితులు ముదిగొండ్ల గోపాల్, ముదిగొండ్ల ఈశ్వర్, ముదిగొండ్ల కోటేష్, కట్టబోయిన గోవర్ధన్‌లు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, భూ సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు గతంలో నిడమానూరు తహసీల్దార్ కార్యాలయంలో పలుమార్లు ఆర్‌టీఐ దరఖాస్తులు సమర్పించామని తెలిపారు. ఆ దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక ఎంఆర్ఓ జంగాల కృష్ణయ్య ప్రైవేటు వ్యక్తులకు చేరవేశారని ఆరోపించారు. దీని నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 20న కొందరు ప్రైవేటు వ్యక్తులు ఫోన్ చేసి బెదిరించారని, అప్పట్లోనే ఆర్డీఓకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు పేర్కొన్నారు. అలాగే జూలై 30న సాయంత్రం ఆర్‌టీఐ దరఖాస్తు సమర్పించేందుకు వెళ్లిన ముదిగొండ్ల కోటేష్‌ను కార్యాలయంలో ఉన్న కొందరు వ్యక్తులు బూతులు తిడుతూ, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. భూమి రికార్డులు, పట్టాలకు సంబంధించిన విషయాల్లో సంతకాలు చేస్తే కేసుల్లో ఇరికిస్తామని బెదిరించినట్లు తెలిపారు. జూలై 31న దరఖాస్తును స్వీకరించినప్పటికీ, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తమ పట్ల విచిత్రంగా ప్రవర్తిస్తూ నిరంతరం బెదిరింపులకు పాల్పడుతున్నారని, తమకు ప్రాణహాని ఉందని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. బెదిరింపులకు సంబంధించిన కాల్ రికార్డింగ్‌లు తమ వద్ద ఉన్నాయని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు రక్షణ కల్పించాలని ఆర్డిఓ ను కోరారు.

# కొత్తపేటలో డ్రైనేజీ, తాగునీటి సమస్యలు పరిష్కరించాలి



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 3:** కొత్తపేట డివిజన్‌లో దశాబ్దాలుగా నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ జలమండలి అధికారులను కోరారు. మంగళవారం హయత్‌నగర్ జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సీజీఎం నాగేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన పాత డ్రైనేజీ పైప్‌లైన్ల కారణంగా తరచూ సమస్యలు తలెత్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. జైన్ మందిర్ లైన్ నుంచి సంతోష్ మెడికల్ హాల్ వరకు, నాగేశ్వరరావు కాలనీ, మారుతి నగర్ రోడ్ నెం.4 మెయిన్ రోడ్, సత్యనగర్, గాయత్రిపురం--ఎస్ఆర్ఎల్ కాలనీ రోడ్ నెం.13 ప్రాంతాల్లో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కమర్షియల్ టాక్స్ కాలనీ రోడ్ నెం.1, ఆర్‌బీఐ కాలనీ--మానస ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో తక్కువ నీటి ఒత్తిడితో తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి నీటి సరఫరాను మెరుగుపరచాలని అధికారులను కోరారు. న్యూ మారుతి నగర్‌లోని రోడ్ నెం.3ఈ, 7, 7ఏ ప్రాంతాల్లో సుమారు 40 సంవత్సరాల క్రితం వేసిన తాగునీటి పైప్‌లైన్లు తరచూ కలుషితమవుతున్నందున ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. పాత పైప్‌లైన్ల స్థానంలో కొత్త తాగునీటి పైప్‌లైన్లను మంజూరు చేసి పనులు తక్షణమే ప్రారంభించాలని పవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మానసిక శారీరక వేధింపులు ఎదురైనప్పుడు అనుసరించాల్సిన పద్ధతులుపై కెజిబివీలో అవగాహన

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు03/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల/కళాశాల యందు బాలల సంక్షేమ కమిటీ (జఔజ) , మరియు "స్కోప్" (చీ+ూ) సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎస్సీ, అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతినిధి కానుగంటి శ్రీశైలం, మరియు స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, బాలల హక్కులు పరిరక్షణ, మరియు 1098,100, 108, 112, తదితర టోల్ ఫ్రీ నెంబర్లు గురించి బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. గుడ్ టచ్, బాడ్ టచ్, మానసిక , శారీరక వేధింపులు ఎదురైనప్పుడు విద్యార్థినీలు అనుసరించాల్సిన పద్ధతులు , మెలకువలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల ఎస్ఓ పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిడబ్ల్యుసి ప్రతినిధులు శ్వేత, శ్రీకాంత్ మరియు పాఠశాల ఉపాధ్యాయబృందం, పాఠశాల విద్యార్థినిలు,తదితరులు పాల్గొన్నారు.



# స్పేస్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి బీడీఎల్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్పేస్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని సోమవారం శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సంస్థ యజమానులు ఎంకేపల్లి రవీందర్ మరియు టంగుటూరు విష్ణు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, శంకర్‌పల్లి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా సేవలు అందించే సంస్థలకే మంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకోవడం, నాణ్యతతో కూడిన సేవలను అందించడం ప్రతి వ్యాపార సంస్థ ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు. కొత్తగా ప్రారంభమైన స్పేస్ రియల్ ఎస్టేట్ సంస్థ అభివృద్ధి చెందుతూ శంకర్‌పల్లి ప్రాంత ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. యువ పారిశ్రామికవేత్తలు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సంస్థ నిర్వాహకులు ఎంకేపల్లి రవీందర్ మరియు టంగుటూరు విష్ణు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.



వినియోగదారులకు నమ్మకమైన, చట్టబద్ధమైన రియల్ ఎస్టేట్ సేవలను అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. ప్లాట్లు, వెంచర్లు, వ్యవసాయ భూములు, పెట్టుబడులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పారదర్శకంగా అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందిస్తామని తెలిపారు. శంకర్‌పల్లి ప్రాంత ప్రజల ఆదరణతో సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# శంకర్‌పల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** చేవెళ్ల ఎమ్మెల్యే యాదన్న సహకారంతో శంకర్‌పల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ శ్రీకారం చుట్టారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ పనులు మున్సిపాలిటీ అభివృద్ధికి కీలకంగా నిలవనున్నాయి. 15వ వార్డులో స్టాంప్ డ్యూటీ నిధులతో రూ.39.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే 11వ వార్డులో రూ.37.60 లక్షల స్టాంప్ డ్యూటీ నిధులతో చేపట్టనున్న మరో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ రహదారులు పూర్తయితే ప్రజల రాకపోకలకు ఉన్న ఇబ్బందులు తొలగి, వర్షాకాలంలో బురద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా 14వ వార్డులో మున్సిపల్ నిధులతో రూ.5.90 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న భూగర్భ మురుగు కాలువ పనులను ప్రారంభించారు. పారిశుద్ధ్య వ్యవస్థను బలోపేతం చేసి, మురుగు నీటి సమస్యలను నివారించడంలో ఈ పనులు కీలక పాత్ర పోషిస్తాయని చైర్మన్ తెలిపారు. ప్రజా ధనాన్ని ప్రతి రూపాయి



ప్రజా ప్రయోజనాలకే వినియోగిస్తామని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు ఫైముదా బేగం సమ్మి, గిరిజ శేఖర్, అశోక్, గణేష్, కో-ఆప్షన్ సభ్యులు బాలకృష్ణ రెడ్డి, మహమూద్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, నాయకులు బాలకృష్ణ, అనంతరెడ్డి, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ సర్కిల్-50లో ముమ్మర పారిశుద్ధ్య డ్రైవ్..

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : వర్షాకాలం నేపథ్యంలో దోమల బెడద, అంటు వ్యాధులు రాకుండా ఉండేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మాదాపూర్ సర్కిల్-50 పరిధిలో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు.సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, డీఈఈ శానిటేషన్ శ్రీమతి రూప దేవి ఆదేశాల మేరకు సర్కిల్‌లోని అన్ని కాలనీలు, మెయిన్ రోడ్లు, కమర్షియల్ ప్రాంతాలలో క్రమం తప్పకుండా శానిటేషన్ పనులు చేపడుతున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముందుగా మెయిన్ రోడ్లపై చెత్త తొలగింపు, రోడ్ స్వీపింగ్, డివైడర్ల శుభ్రత పూర్తి చేసిన అనంతరం, శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ల పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్మికులు గ్యాంగ్ వర్క్ ద్వారా అంతర్గత కాలనీ రోడ్లు, గల్లీలలో చెత్త సేకరణ, ఓపెన్ డ్రెయిన్ల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ నిర్వహిస్తున్నారు.

ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు స్పందిస్తూ స్పాట్‌లోనే సమస్యలను పరిష్కరిస్తున్నామని, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు షిఫ్టుల్లో పనులు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ప్రజారోగ్యమే ప్రథమ ప్రాధాన్యంగా భావించి పారిశుద్ధ్య పనులను మరింత పటిష్టంగా కొనసాగిస్తామని డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. చెత్తను రోడ్లపై వేయకుండా జీహెచ్ఎంసీ వాహనాలకే ఇవ్వాలని, స్వచ్ఛ భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.




# జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా జక్క దయాకర్ రెడ్డి



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు03/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వపల్లి గ్రామం సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.రైతు సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ,నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీకి నా బాధ్యతగా జిల్లా రైతు సంఘం బలోపేతం చేయడానికి సహాయశక్తి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జక్క దయాకర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# మాజీమంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి వర్ధంతి



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 03/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడుర్ మండలం మరియు గ్రామానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన రాజకీయ దురంధరుడు, కింగ్ మేకర్, ప్రజాసేవే పరమావధిగా భావించి రాజకీయ రంగంలో చెరగని ముద్ర వేసిన మహానేత కీర్తిశేషులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి సేవలు ఆశయాలు చిరస్మరణీయం.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వినమ్ర నివాళులు అర్పించిన ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వెల్దండ మండలం రాఘయిపల్లి గ్రామానికి చెందిన కోనేటి లచ్చుమామ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించిన గోలి శ్రీనివాస్ రెడ్డి, అవసరమైన సమయంలో తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, ఉప సర్పంచ్ కొండల్ యాదవ్, వెంకటయ్య, మెండే శ్రీను, అంజి మాస్టర్, గణేష్, అశోక్, పాపా, గిరి, మలేష్, సుదర్శన్, సురేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




# పరిపూర్ణమైన విశ్వశాంతి మహాయాగం

### యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రముఖులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ మైదానంలో 16 రోజులుగా నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహా యాగ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవో పేతంగా కొనసాగింది. విష్ణు పంచాయతనం, ఆవిత చండి, అతిరుద్ర యాగాలతో ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యం నిండిపోయింది. రుత్వికుల వేద ఘోష కల్వకుర్తి ప్రాంతమంతా విస్తరించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేదమంత్రోచ్చారణలు కల్వకుర్తిని పావనం చేశాయి. సోమవారం చివరి రోజు నిర్వహించిన కార్యక్రమాలతో త్యాగం పరిపూర్ణమైంది. చివరి రోజు ఉదయం 7:30 కు శాంతి హోమాలు గోపూజ విశేష కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా పూర్ణాహుతి గురుపూజ అవబృద స్నానం ఆచరించారు. సాయంత్రం ఉత్సాహంగా శ్రీకృష్ణ ఉట్టి కొట్టు కార్యక్రమం జరిపారు రాత్రి శ్రీ రాధాకృష్ణ శాంతి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 16 రోజులపాటు వేదమంత్రాలు పట్టించిన రుత్వికులను ఘనంగా సత్కరించారు. ముగింపు సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. సంప్రదాయాలను గౌరవించి ధర్మబద్ధంగా జీవించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరి పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగ నిర్వాహకులు స్వామీజీ ఎమ్మెల్యేకు ఖడ్గాన్ని బహుకరించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు ప్రముఖులు యాగానికి విచ్చేశారు. మిత్రులందరికీ యాగ కమిటీ ఘనంగా సత్కరించింది. 16 రోజులపాటు అన్ని విధాల సహకరించిన వారందరికీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ లు శాంతి హోమం నిర్వహించారు. యాగ నిర్వాహకులు జూలూరు రమేష్ బాబు, కొండూరు గోవర్ధన్, బీచని బాలకృష్ణ, చిగుళ్లపల్లి సతీష్, పోలా సురేందర్, మాచి పెద్ది రామస్వామి, జూలూరు ప్రకాష్, కల్మిచర్ల గోపాల్, అశోక్, మురళి, పెద్దయ్య, జంగయ్య గౌడు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదను తప్పించెందుకు సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఎలుగుబంటి వేషం



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు03/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామం ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యకు పరిష్కారం గ్రామంలో చాలా సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతుల బెడదను తప్పించేందుకు వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఆత్మకూరు(ఎం)మండల సర్పంచుల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఎలుగుబంటి వేషం వేయించి కోతులను గ్రామం నుండి తరిమికొట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ కోతులు ఇళ్లపై దాడులు వృద్ధులు పిల్లలు భయంతో జీవించాల్సిన పరిస్థితి గ్రామ ప్రజలకు ఊరట కలిగిస్తూ ఏళ్ళుగా చెప్పుకుంటూ వచ్చిన సమస్యను మాటల్లో కాకుండా చర్యల్లో పరిష్కరించి చూపించిన నాయకత్వం. ఇది ప్రజల సమస్య నా సమస్యగా భావించి నిరంతరం పరిష్కారం దిశగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ ఆర్థిక సహకార చెక్కుల పంపిణీ

### మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని 207 దేవాలయాలకు రూ.76.03 లక్షలు

### ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు



**క్రైమ్ మిర్రర్,మల్కాజ్‌గిరి:** మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని వాణినగర్ శ్రీ విజయ వినాయక స్వామి దేవాలయంలో తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు--2026 దేవాదాయ ఆర్థిక సహకార చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆలయాల ప్రతినిధులకు ఆర్థిక సహకార చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాస బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారం అభినందనీయమని అన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని పురాతన, ప్రసిద్ధి చెందిన దేవాలయాలకు మరింత అధికంగా ఆర్థిక సహాయం అందించడంతో పాటు నూతన ఆలయాలకు కూడా ఆర్థిక సహాయం మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖని కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని 207 దేవాలయాలకు రూ.76 లక్షల 3 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆషాఢ మాస బోనాల పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారులు వెంకన్న, శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, సబితా, అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, శిరీష జితేందర్ రెడ్డి, మురుగేష్, నాయకులు బొద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, అమినుద్దీన్, డోలి రమేష్, తోట నరేందర్ రెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, శోభన్ బాబు, శివ గౌడ్, సాయి గౌడ్, వంశీ ముదిరాజ్, హేమంత్ పటేల్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, జక్కుల కిరణ్ ముదిరాజ్, మాసెట్టి అనిల్ కుమార్, విజయ్ రెడ్డి, ఆలయ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ఘనంగా ప్రారంభమైన 'రాజన్న టీ కొట్టు'


### ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలంలోని హైదరాబాద్ రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేసిన లి'రాజన్న టీ కొట్టు'లిను సోమవారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, చిన్న వ్యాపారాలే ఎంతోమంది కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తాయని అన్నారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ, వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకోవాలని సూచించారు. నిజాయితీ, నాణ్యత, కష్టపడి పనిచేసే తత్వమే ప్రతి వ్యాపారాన్ని విజయవంతం చేస్తుందని అన్నారు. రాజన్న టీ కొట్టు నిర్వాహకులు వ్యాపారంలో మంచి పేరు సంపాదించి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, శంకర్‌పల్లి ప్రాంతంలో కొత్తగా వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజన్న టీ కొట్టు ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. టీ కొట్టు నిర్వాహకులు జామ విష్ణు, శ్రీకాంత్ మిట్టు, ప్రసాద్ అతిథులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వినియోగదారులకు నాణ్యమైన టీతో పాటు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపర్తి చంద్రమౌళి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ ఆనంద్, కౌన్సిలర్లు అశోక్, ప్రశాంత్, వెల్దుర్తి సర్పంచ్ బ్యాగమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులు ఎరువులు పురుగు మందులు అధికంగా వాడకూడదు

### మండల వ్యవసాయ అధికారి పద్మజ




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** రైతులు నీటి వసతి ఉన్నంత మేరకే పంటలను వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పద్మజ సూచించారు. మండల కేంద్రంలోని డీలర్ షాపులను, ఆమె పర్యవేక్షించి, రావిగూడెంలోని బిసం పరమేశ్ రైతు పొలాన్ని సందర్శించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. అధిక మొత్తంలో యూరియా తీసుకొని నిల్వ చేసుకోవద్దని, నిజంగా అవసరం వున్న రైతులకు అందుబాటులో లేకుండా పోతుంది అన్నారు.. నీటి వసతి లేని చోట ఆరుతడి పంటలు వేయాలని సూచించారు. సర్పంచ్ వరికుప్పల భువనేశ్వరి విజయ్, ఏఈఓ నేతాజీ, రమేష్, రైతులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా ముగిసిన శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం

**పూర్ణాహుతి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** జూలై 19 నుంచి ఆగస్టు 3 వరకు నిర్విరామంగా 15 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం సోమవారం పూర్ణాహుతి మహోత్సవంతో ఘనంగా ముగిసింది. చివరి రోజు నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన పూర్ణాహుతి కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి యాగశాలలో ప్రత్యేక హారతులు సమర్పించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో జీవించాలని, రైతులకు మంచి పంటలు పండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పుణ్య కార్యక్రమానికి మండల, పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల మరియు పట్టణ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూర్ణాహుతిలో పాల్గొన్నారు. యాగశాల వద్ద భక్తుల రద్దీ నెలకొనగా, వేద పండితుల ఆశీర్వచనాలతో కార్యక్రమం మరింత భక్తిమయంగా కొనసాగింది. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోదరి కూడా ఈ మహాయాగం పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



లోకక్షేమం, విశ్వశాంతి, రాష్ట్ర ప్రజల సుఖశాంతి, సమృద్ధి, సస్యశ్యామలం కోసం నిర్వహించిన ఈ శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం 15 రోజుల పాటు అత్యంత వైభవంగా కొనసాగి, వేలాది మంది భక్తులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచెత్తింది. ప్రతిరోజూ హోమాలు, ప్రత్యేక పూజలు, వేదపారాయణాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించగా, చివరి రోజు పూర్ణాహుతి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగి మహాయాగానికి ఘన ముగింపు పలికింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులు యాగశాల నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.

# తల్లిపాల వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రతి కుటుంబానికి తల్లిపాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించాలి**

**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పోషక అభియాన్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను అత్యంత ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించాలని, తల్లిపాలతో శిశువు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తల్లిపాల ప్రాధాన్యత, శిశు పోషణ, తల్లి ఆరోగ్యం, సమతుల్య ఆహారంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య, సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన ప్రత్యేక అవగాహన గోడపత్రికను (పోస్టర్‌ను) జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో), జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ శాఖ అధికారి పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత ముఖ్యమని, అలాగే తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు సహజంగానే అందుతాయని తెలిపారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అందువల్ల ప్రతి గర్భిణి, బాలింతకు తల్లిపాల ప్రాముఖ్యతపై సమగ్ర అవగాహన కల్పించడం మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహించే తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాల్లోని అంగన్వాడీల్లో ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించి, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక చర్చలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తల్లిపాలపై ప్రజల్లో ఉన్న అపోహలను శాస్త్రీయ ఆధారాలతో తొలగించి, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలే ఉత్తమ ఆహారమనే సందేశాన్ని చేరవేయాలని ఆదేశించారు. పోషకాహార లోపాన్ని తగ్గించడం, శిశు మరణాలను నివారించడం, చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించడం వంటి లక్ష్యాల సాధనలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రభుత్వం అమలు చేస్తున్న పోషక అభియాన్ కార్యక్రమం లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి కార్యక్రమం ఫలవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.





# ఏటీఎంల వద్ద మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్


**ఆరుగురు నిందితుల అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**130 ఏటీఎం కార్డులు, నగదు, పీఓఎస్ యంత్రాలు స్వాధీనం**






**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 03:** ఏటీఎంల వద్ద అమాయకులు, ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేర ముఠాను అమీన్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలకు చెందిన ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 27న కిష్టారెడ్డిపేటలోని ఎస్‌బీఐ ఏటీఎంకు నగదు డ్రా చేసుకునేందుకు వెళ్లిన ఓ వ్యక్తికి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు సహాయం చేస్తామని చెప్పి అతని ఏటీఎం కార్డు, పిన్ వివరాలు తెలుసుకుని కార్డును మార్పిడి చేశారు. మరుసటి రోజు బాధితుడి ఖాతా నుంచి రూ.65,400 నగదు డ్రా అయినట్లు సందేశాలు రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తులో నిందితులు ఏటీఎంల వద్ద మాటల్లో పెట్టి వృద్ధులు, అమాయకుల ఏటీఎం పిన్‌ను గమనించి, వారి కార్డులను మరో కార్డుతో మార్చి అనంతరం వివిధ ఏటీఎంల నుంచి నగదు డ్రా చేయడంతో పాటు పీఓఎస్ స్వైప్ యంత్రాల ద్వారా కొనుగోళ్లు చేసినట్లు వెల్లడైంది. అమీన్‌పూర్, హైదరాబాద్, సైబరాబాద్ పరిసర ప్రాంతాలతో పాటు హర్యానాలోనూ ఇదే తరహా నేరాలకు పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 130 ఏటీఎం కార్డులు, రెండు భీమ్ యూపీఐ పైన్ ల్యాబ్స్ పీఓఎస్ (స్వైప్) యంత్రాలు, మూడు ఆటోరిక్షాలు, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.27,230 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు చెందిన మరో ఎనిమిది మంది గతంలో హైదరాబాద్, సైబరాబాద్ ప్రాంతాల్లో ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసిన అమీన్‌పూర్ పోలీసుల పనితీరును సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు. ప్రజలకు సూచనలు: ఏటీఎంల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దని, ఏటీఎం పిన్‌ను ఎవరికీ చెప్పవద్దని, కార్డును ఇతరులకు ఇవ్వవద్దని పోలీసులు సూచించారు. ఏటీఎంల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.



# హామీని నిలబెట్టుకోవాలి

**మోడల్ స్కూల్ విద్యార్థులకు సీసీ రోడ్డు వెంటనే నిర్మించాలి: ఎస్ఎఫ్ఐ**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 03(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలంలోని మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ) చౌటుప్పల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే రెండుసార్లు ప్రత్యక్షంగా మోడల్ స్కూల్‌ను పరిశీలించినప్పటికీ ఇప్పటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి విద్యార్థులు జారి పడే ప్రమాదం ఏర్పడుతోందని, ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లడం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ఈ రహదారి విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. కాబట్టి అధికారులు మొండి నిద్ర వీడి, ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అమలు చేస్తూ మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ్ మండల నాయకుల పోలేపల్లి మల్లేష్, సర్వే అరవింద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## తొలి దశ ఉద్యమకారునికి నివాళు లర్పించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 03(క్రైమ్ మిర్రర్):** ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య గుండెపోటుతో సోమవార తెల్లవారుజామున మరణించగా ఆయనకి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన స్వగ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, మొగుళ్ళ శ్రీనివాస్, పలుసం రమేష్,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, సాయిని యాదగిరి బొడిగెసుదర్శన్, ఐటిపాముల పుష్పమ్మ, మల్లం వెంకటేశం, ఎక్కలదేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాస చారి, కొత్త రామ చందర్ ,దండ మల్లికార్జున్ ,కొండూరు సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, దండ మల్లికార్జున్,ఎదురుగట్ల యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, ఎడవల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాల రూపకల్పనలో పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యం

**డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి డబుల్ ఎంట్రీలు, పొరపాట్లకు తావివ్వొద్దు**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, డిజిటలైజేషన్ పనుల పురోగతి, ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ అమలుపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్దేశించిన గడువులోగా పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..., ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటరు పేరు నమోదు, పేర్ల తొలగింపు, వివరాల సవరణ, చిరునామా మార్పు, లింగం, వయస్సు, ఇతర వ్యక్తిగత వివరాల్లో మార్పులకు సంబంధించిన దరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి డబుల్ ఎంట్రీలు, నకిలీ నమోదులు, సాంకేతిక లోపాలు లేదా సమాచారం నమోదు చేసే సమయంలో పొరపాట్లు జరగకుండా అన్ని స్థాయిల్లో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా మాత్రమే నమోదు చేయాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..., ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రజలు ఎన్నికల సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు అందించే సేవలను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలను పూర్తిస్థాయిలో తప్పులులేకుండా రూపొందించేందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామనిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇప్పటికే సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో గుర్తించిన ఎస్‌డీ అన్‌మ్యాపింగ్ ఎర్రర్ ఎంట్రీలకు సంబంధించిన ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి, అవసరమైన సూచనలు, అభ్యంతరాలు తెలియజేయాలని కోరినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల సహకారంతో పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, అవసరమైతే విచారణ నిర్వహించి పారదర్శకంగా నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, నాగర్ కర్నూల్ ఆర్డీఓ అర్చన, కొల్లాపూర్ ఆర్డీవో, బన్సీలాల్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, డిటి కల్పన, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 56 వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశం**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జిల్లా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఈ వారం మొత్తం 56 వినతిపత్రాలు అందాయని ప్రజావాణి అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులను స్వీకరించి, ఒక్కో అర్జీదారుడి సమస్యను ఓపికగా విని, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాల పరిధిలోని గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలు, సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రతి అర్జీపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, అర్హత మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజావాణిలో అందిన అర్జీలపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించి, పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందిని జిల్లా రెడ్ క్రాస్ సంస్థలో సభ్యత్వం నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవ సహాయం,డిఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ ఏర్పాట్ల పరిశీలించిన: జాయింట్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్

**నీటి నిల్వలు తొలగించి, రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులకు జాయింట్ సీపీ ఆదేశం**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 03:** సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ సోమవారం పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్-65పై కీలక కూడళ్లు, ట్రాఫిక్ పాయింట్లు, ముత్తంగి పిస్తా హౌస్ సమీపంలోని నీటి నిల్వ ప్రాంతం, అలాగే ఇస్నాపూర్ నుంచి రుద్రారం వరకు కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతా చర్యలను సమీక్షించిన జాయింట్ సీపీ, వర్షపు నీటి నిల్వలను వెంటనే తొలగించి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులు, పనులు నిర్వహిస్తున్న సంస్థలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు పెంచాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ-2 శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఆది మూర్తి, పటాన్‌చెరు ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ శ్యామ్ సుందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి అతిథి అధ్యాపకుల పాలాభిషేకం

ఆగస్టు 1నే జీతాలు.. అధ్యాపకుల్లో హర్షం

మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు

జీతాల చెల్లింపుతో ఆనందంలో అతిథి అధ్యాపకులు

భెల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాలాభిషేకం

అతిథి అధ్యాపకుల సమస్యకు సీఎం స్పందన

దామెర ప్రభాకర్ ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమం

ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు.. సీఎం ఆదేశాల అమలు

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అతిథి అధ్యాపకుల కృతజ్ఞతలు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 03:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల ఒకటో తేదీన అతిథి అధ్యాపకుల జీతాలను చెల్లించే విధానాన్ని అమలు చేయడంతో, శేరిలింగంపల్లి భెల్ టౌన్‌షిప్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం అధ్యాపకులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు దామెర ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, దశాబ్దకాలంగా నెలనెలా జీతాలు ఆలస్యమవుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అతిథి అధ్యాపకులకు ఇకపై ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలు అమలులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 1న జీతాలు ఖాతాల్లో జమ




కావడంతో అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దామెర ప్రభాకర్ మాట్లాడుతూ.. అతిథి అధ్యాపకుల సమస్యను గుర్తించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా అతిథి అధ్యాపకుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. మరాటి నర్సింలు, ఎస్. శ్రీనివాస్ రావు, మధుసూదన్ రావు, ముత్యాలు, తుకారం రాథోడ్, సురేష్, ఆంజనేయులు, రమ్య, సుధారాణి, సయ్యద్ మక్సుద్, డా. సతీష్, సాయి శ్రీకాంత్, ఖలీల్, యునస్‌తో పాటు అతిథి అధ్యాపకులు నాగరాజు, కమలాకర్, అనూష, పెద్దయ్య, ఎండి ఆసిఫ్, నిర్మలాదేవి, మాధురి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు వెయ్యాలని ఎమ్మెల్యే ఐలయ్యకి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ సోమిరెడ్డి

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 03/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కలిసిన సర్పంచ్ల ఫోరం ఆత్మకూరు (ఎం)మండల అధ్యక్షులు లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి  మెయిన్ రోడ్డు నుండి లింగరాజుపల్లి వరకు రోడ్డు  మంజూరై ఆరు నెలలు కావస్తుంది కానీ రోడ్డు వేయకపోవడం వలన అస్తవ్యస్తంగా తయారై వర్షాలకు దెబ్బతిని గుంతలు గుంతలుగా మారడం జరిగిందనీ త్వరగా పనులు మొదలు పెట్టాలని ఎమ్మెల్యేకి తెలిపారు.



# పేదల ఇంటి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలను అడ్డుకోవాలి.

నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది.

ఖుదాబక్షపల్లి భూ వివాదంపై సీపీఐ, ఏఐవైఎఫ్ డిమాండ్

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ జీవితకాల పొదుపుతో, సంపాదించుకున్న ఇంటి స్థలాలను అధికార బలం, రాజకీయ ప్రభావంతో స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతాలని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ అన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధంగా వ్యవహరిస్తే, సామాన్య ప్రజలకు న్యాయం ఎక్కడ లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఖుదాబక్షపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో, నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన, కుటుంబం దశాబ్దాలుగా అనుభవిస్తున్న 188 గజాల ఇంటి స్థలాన్ని, వివాదాస్పదంగా మార్చి అక్కడ మహిళా సమాఖ్య భవనం నిర్మించాలని ప్రయత్నించడం అన్యాయమన్నారు. బాధిత కుటుంబ సభ్యులు తమ స్థలంలో నిర్మాణం చేపట్టవద్దని గ్రామ సర్పంచ్, మండల అధికారులు, సంబంధిత శాఖల అధికారులకు పలుమార్లు, వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన కనిపించలేదని ఆరోపించారు. తమ హక్కును కాపాడుకునేందుకు అభ్యంతరం తెలిపిన వారిపైనే, కేసులు నమోదు అయ్యాయన్నారు. ఈ భూ వివాదంపై రెండు దఫాలుగా మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీఓ రవి కుమార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి, విచారణ చేపట్టారని తెలిపారు. ఆ సమయంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు, ఆ స్థలం పూర్వం నుంచే వడ్డెర కుటుంబానికి చెందినదేనని స్పష్టంగా వివరించారని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రజల వాంగ్మూలాలను పక్కనబెట్టి వివాదాన్ని కొనసాగించడం వెనుక ఉన్న, కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ప్రజల వాంగ్మూలాలు, స్థానిక ఆధారాలు, భూ చరిత్రను పరిగణనలోకి తీసుకోకుండా, కొందరి ప్రభావానికిలోనై ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు పంపుతున్నారనే, ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని బూడిద సురేష్ పేర్కొన్నారు. ఒకసారి తప్పుడు నివేదికలు ప్రభుత్వ రికార్డుల్లో చేరితే, వాటి ప్రభావం బాధిత కుటుంబాలపై సంవత్సరాల పాటు ఉంటుందని, అందుకే అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సంతకాల ఫోర్జరీ కేసులపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసిన వ్యక్తి



కనీసం తన పేరు కూడా స్వయంగా రాయలేని పరిస్థితిలో ఉన్నాడని, అలాంటి వ్యక్తిపై ఫోర్జరీ ఆరోపణలు మోపడం, ఎంత వరకు సమంజసమో ఉన్నతాధికారులే విచారించాలని కోరారు. ఈ అంశంపై స్వతంత్ర విచారణ జరిపించి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, సంబంధిత స్థలంపై కోర్టు ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా తిరిగి నిర్మాణ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులను అమలు చేయించడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతని, న్యాయస్థానాల ఆదేశాలను ఉల్లంఘించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని అన్నారు. గతంలో ఇదే స్థలంలో బాధిత కుటుంబానికి చెందిన ఓర్సు ఇద్దయ్య, నివాసం కూడా ఉండేవాడని గ్రామ పెద్దలు విచారణలో వెల్లడించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పాత రికార్డులు, స్థానిక సాక్ష్యాలు, కోర్టు ఉత్తర్వులు, రెవెన్యూ పత్రాలను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ యాజమాన్యాన్ని నిర్ధారించాలని కోరారు. పేదలకు సంక్షేమ భవనాలు నిర్మించడం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, అందుకోసం నిరుపేదల వ్యక్తిగత ఆస్తులను వివాదాస్పదం చేయడం, సమంజసం కాదని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఉన్నత రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు ఈ వ్యవహారంలో తక్షణమే జోక్యం చేసుకుని, నిష్పాక్షిక విచారణ నిర్వహించాలని సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చట్ట బద్ధమైన, ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని బూడిద సురేష్ స్పష్టం చేశారు.

**--ఫోర్జరీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి..సురేష్**

బాధితుడైన బొంత మల్లేష్ చదువుకోలేదని, తనకు రాయడం రాదని ఫోర్జరీ చేసే అవకాశం లేదని సురేష్ అన్నారు. నిజానికి ఫోర్జరీ జరిగిందని అనిపిస్తే, గట్టి విచారణ జరిపి సదరు వ్యక్తులు ఉన్నారని తేలితే చర్యలు తీసుకోవాలన్నారు. అమాయకుడైన మల్లేష్ పై కేసును ఎత్తివేసి, దానికి కారణమైన వ్యక్తులపై విచారణ జరపాలన్నారు. తప్పు చేసిన వారికి ఉపేక్షించే పని లేదని, అలాంటి వారు విచారణలో తేలితే వారిని శిక్షించాలని ఆయన పోలీస్ డిపార్ట్మెంట్ ను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు ఇస్కిళ్ల మహేందర్, ఖుదాబక్షపల్లి గ్రామశాఖ కార్యదర్శి మేతరి యాదయ్య, సీనియర్ నాయకుడు ఎర్రజాల మహేందర్, సహాయ కార్యదర్శి యాదగిరి, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, పొట్టగిరి, జంగిలి వెంకన్న, బొమ్మరగొని హనుమంతు, గోగు శేఖర్, గోల్కొండ లింగం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.